

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

అసంతృప్తి జ్వాలలు..



- టికెట్ రాని కాంగ్రెస్ నేతల అలక
- ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డికి ససేమీరా అంటున్న దండెం, మర్రివర్గం
- కేఎల్ఆర్ నాన్ లోకల్‌గా చిత్రీకరించిన లోకల్ క్యాడర్
- శేరిలింగంపల్లి, రాజేందర్‌నగర్‌లో సీనియర్ల తిరుగుబాటు
- భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు
- అసంతృప్తులను బుజ్జగించే పనిలో అధిష్టానం

కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డవారు తమ ఆగ్రహాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. పార్టీపై తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు, తమ భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. శుక్రవారం కాంగ్రెస్ రెండో జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఇందులో పార్టీ సీనియర్లకు, టికెట్ ఆశించిన వారికి నిరాశే మిగిలింది. ఉమ్మడి జిల్లాలో రెండో చోట్ల వలస నేతలకు టిక్కెట్ దక్కింది. దాంతో పార్టీలో ఎప్పటి నుంచో ఉన్న వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమను కాదని ప్రజలతో లేని వారికి, నాన్ లోకల్స్‌కి టికెట్ ఎలా ఇస్తారని అధిష్టానాన్ని ప్రశిస్తున్నారు. అయితే అసంతృప్తులను బుజ్జగించేందుకు అధిష్టానం పెద్దలు రంగంలోకి దిగారు. ఏది ఏమైనా రెండో జాబితా పార్టీలో అలజడిని సృష్టించింది.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

2లో...

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు సరికాదు

- సీఐటీయూ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్
- సీఐటీయూ ఆధ్వర్యంలోనిరసన



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు సరికాదని సీఐటీయూ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య 1942 అంతకు ముందు నుంచి సరిహద్దులు, ప్రార్థన మందిరాలు, మసీదుల భూభాగంలోని సమస్యలపై ఒకరుపై ఒకరు దాడులు చేసుకుంటున్నారన్నారు. అనేక యుదాల్లో వేలమంది జనాభా చనిపోయినట్టు తెలిపారు. ప్రపంచ దేశాలతో కూడిన ఐక్యరాజ్యసమితి చర్చలు జరిపిందన్నారు. 1948 మే14న ఇరుదేశాలను విభజించి ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాలుగా ఏర్పాటు చేశారన్నారు. దాంతో పాటు అక్కడున్న కొన్ని ప్రార్థన మందిరాలు, మసీదులు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఉండాలని నిర్ణయించినట్టు తెలిపారు. కొన్నేండ్ల తర్వాత ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన నిబంధనలకు విదురుద్ధంగా హమస్ ఉగ్రవాద సంస్థ, మతశక్తులు 1982లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారన్నారు. మళ్లీ పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తోందన్నారు. ఈ దాడుల్లో పాలస్తీనాలో 4,300 మంది పైగా చనిపోయారని చెప్పారు. 1000 మంది చిన్న పిల్లలున్నార న్నారు. 1200 మంది పైగా మహిళలున్నట్లు చెప్పారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, మండల కన్వీనర్ బుగ్గరాములు, శిరీష, కల్ప నా, జయమ్మ, ఐలమ్మ, పుణ్యవతి, పుష్పమ్మ, హంసమ్మ, కళమ్మ, బీమమ్మ, శాంతమ్మ పద్మ, రంగమ్మ, సుక్కమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన అవకాశం ఇవ్వండి

- మరింత అభివృద్ధికి కృషి చేస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

2లో...



ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- బండ్లగూడలో పోలింగ్ కేంద్రాల పరిశీలన
- కమిషనర్ శరత్‌చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. శనివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. హిమాయత్‌సాగర్ ప్రభుత్వ పాఠశాల, దర్గా ఖలిజాఖాన్, కస్తూర్బా గాంధీ స్కూల్, బండ్లగూడ వార్డు అఫీసు, శివాజీనగర్ యూత్ బిల్డింగ్, డాన్‌బాస్కో స్కూల్, అభ్యుదయనగర్ కమ్యూనిటీ హాల్, పీఎన్‌టీ కాలనీ, హైదర్షాకోట్, బండ్లగూడ, గంధంగూడ, అంగన్‌వాడీ కేంద్రా లను పరిశీలించారు. శానిటేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్, తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

- కొడంగల్‌లో ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.3లక్షల 36వేలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్ఐ భరత్‌రెడ్డి



5లో...

తెలంగాణలో ఎగిరేది

కాంగ్రెస్ జెండానే..

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ..

- కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్
- పరిగిలో రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలి
- నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్న కేసీఆర్
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్
- తాండూర్, పరిగి, చేవెళ్లలో కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర



నవతెలంగాణ-పరిగి

తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. శనివారం వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర నిర్వహించారు. తాండూర్, పరిగి, చేవెళ్ల నియోజకవర్గాల్లో ఈ యాత్ర కొనసాగింది. ముందుగా తాండూర్‌లో ప్రారంభమైన యాత్ర పరిగి మీదుగా చేవెళ్లలో ముగిసింది. ఈ యాత్రలో డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పరిగి పట్టణంలోని డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి నివాసం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు వేలాది మంది కార్యకర్తలతో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పరిగి పట్టణ కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సభలో డీకే మాట్లాడారు.. తెలంగాణను ఇచ్చింది సోనియాగాంధీ అని గుర్తుచేశారు. సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని తెలిపారు. భారతదేశంలోని అత్యంత అవినీతి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రధాని

మిగతా 7లో...

మహిళాల సంఘం సభ్యులతో సమావేశం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామం లోని వీకర్ సెక్షన్ కాలనీ వాసులు, మహిళా సంఘం సభ్యులతో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలు తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, వార్డ్ మెంబర్ రాగం జంగయ్యయాదవ్, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజుముదిరాజ్, ఇ.అనిల్, రాణి, ఆసియా, బబ్లు నాయక్, వినోద్‌నాయక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సురేందర్, దర్గా ప్రవీణ్ ముదిరాజ్ సమక్షంలో సుమారు 300 మంది యూత్ సభ్యులు, యువ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సురేందర్, రాజు, మహేష్, నర్సింహ, జంజీర్, సుదీర్, జుబిర్, కిరణ్, శ్రీకాంత్, మని, రాజు, శ్రీశైలం, ప్రవీణ్ ముదిరాజ్, కృష్ణ, రాములు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి



- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కోరారు. శనివారం మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికొండకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాంలు, మణికొండ మహిళ అధ్యక్షురాలు రూపారెడ్డి, కౌన్సిలర్లు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అసంతృప్తి జ్వాలలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో అగ్గి రాజుకుంది. కొత్తగా తెరమీదికి వచ్చిన నాయకత్వానికి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడంతో సీనియర్లు భగ్గుమంటున్నారు. స్థానికంగా ప్రజాధారణ ఉన్న నాయకులకు టికెట్లు ఇవ్వకుండా.. ఆర్థికంగా బలంగా ఉన్న నాయకులకు టికెట్లు ఇచ్చారని అసంతృప్తులు వాపోతున్నారు. ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేని నాయకత్వాన్ని బరిలో దింపడంతో పెద్దగా ప్రయోజనం ఉండబోదని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. రాజేందర్‌నగర్ నియోజకవర్గంలో సీనియర్ నాయకత్వం ఉన్నప్పటికీ.. మున్సిపల్ ప్రాంతానికి పరిమితంగా ఉన్న కస్తూరి నరేందర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడాన్ని రాజేందర్‌నగర్ కాంగ్రెస్ నాయకులు తప్పుపడుతున్నారు. నరేందర్ కోసం పనిచేయాల్సిన అవసరం తమకు లేదని సీనియర్ నాయకత్వం స్పష్టం చేసింది. భవిష్యత్ కార్యాచరణపై అంతర్గత సమావేశాలకు సిద్ధమవుతోంది.

శేరిలింగంపల్లిలో కూడా రెండు రోజుల కింద పార్టీలో చేరిన కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆ పార్టీ సీనియర్ నాయకత్వం జీర్ణించుకోలేకపోతోంది. అయితే ఇక్కడ బలమైన సామాజిక వర్గం నుంచి కొంతకాలంగా టికెట్ ఆశించిన రఘునాథ్‌యాదవ్‌కు టికెట్ రాలేదు. సీనియర్ నాయకులు జైపాల్ కూడా ఈ ప్రాంతం నుంచి టికెట్ ఆశించారు. ఇరువురికి టికెట్ రాకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్త వారికి టికెట్ ఇవ్వడంతో అధిష్టానంపై ఈ ప్రాంత శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న మహేశ్వరం నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్ సర్వప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా స్థానికంగా సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ.. మంత్రి సబితాఇంద్రారెడ్డి ఢీకొట్టే సత్తా ఉన్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. దాంతో మహేశ్వరం స్థానిక క్యాడర్ తమకు టికెట్ ఇవ్వకుండా నాన్ లోకల్‌కు టికెట్ ఇవ్వడమేంటనీ ప్రశ్నిస్తోంది. కేఎల్ఆర్‌తో కలిసినడిసేందుకు క్యాడర్ వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. రాత్రికి రాత్రి అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటోంది.

ఇబ్రహీంపట్నం టికెట్ కోసం పోటీ పడిన ముగ్గురిలో మల్‌రెడ్డి రంగారెడ్డికి టికెట్ రావడంతో దండెం రాంరెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డిలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మల్‌రెడ్డికి సపోర్టు చేయడం అనేది కుదరదు అనే సంకేతాలు పంపుతున్నారు. అవకాశవాద రాజకీకయాలు చేసే వారికి టికెట్ ఎట్లా ఇస్తారని వారు అధిష్టానాన్ని నిలదీస్తున్నారు.

ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుయాష్కిగౌడ్‌ను ప్రకటించడంతో రెడ్డి సామాజిక వర్గం ఏకమైంది. తమ సామాజిక వర్గానికి టికెట్ రాకపోవడంతో జక్కిడి ప్రభాకర్, దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి వర్గాలు మధుయాష్కికి సపోర్టు చేయడానికి వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. మధుయాష్కికి వ్యతిరేకంగా సమావేశాలు సైతం నిర్వహించినట్టు సమాచారం. ఎల్‌బీనగర్‌లో రెడ్డి సామాజిక వర్గం కాంగ్రెస్ అభ్యర్థికి సపోర్ట్ ఇవ్వకపోతే.. గట్టెక్కడం కష్టంగా ఉండనుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.

అసంతృప్తులను బుజ్జగించే పనిలో అధిష్టానం

ఎమ్మెల్యే టికెట్లు ఆశించి భంగపాటుకు గురైన వారికి సర్ది చెప్పేందుకు కాంగ్రెస్ అధినాయకత్వం రంగంలోకి దిగింది. అసంతృప్తులను బుజ్జగించి, వారికి ఇతర పదవులు ఇస్తామని చెబుతున్నట్టు తెలుస్తోంది. పార్టీ నిర్ణయించిన వ్యక్తికి సహకరించాలని కోరినట్టు సమాచారం. అయితే దీనికి అసంతృప్తుల నుంచి ఎలాంటి సమాధానం వస్తుంది అనేది చూడాల్సి ఉంది. అసంతృప్తులు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తారా.. లేక పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తారా అనేది వేచి చూడాలి.

ఓట్ల ముచ్చట్లు

వి'చిత్ర' ప్రచారం

- ఎల్ఈడీ స్క్రీన్‌లతో ప్రచార హోరు
- ఒకే చోట రెండు పార్టీల పోటా పోటీ ప్రచారం

నవతెలంగాణ-కొడంగల్

ఎన్నికల్లో ప్రచారం ఎంతో కీలకం. ఆయా పార్టీలు తమ ప్రచారానికి పదను పెట్టిన విషయం విధితమే. వినూత్న రీతిలో పార్టీలు ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు త్వరగా అర్థం అయ్యేలా టెక్నాలజీని ఉపయోగించి ప్రచారంలో దూసుకుతున్నాయి. ఇలాంటి ఘటనే కొడంగల్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎల్ఈడీ స్క్రీన్‌లతో ప్రచారం నిర్వహించాయి. వివరాళ్లోకి వెళ్తే..

కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా ఎల్ఈడీ స్క్రీన్‌లతో ప్రచారం నిర్వహించాయి. ఒకవైపు కాంగ్రెస్ ఎల్ఈడీ స్క్రీన్ రథాన్ని ఉంచి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల అమలుపై స్క్రీన్ ద్వారా ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. మరో వైపు బీఆర్ఎస్ ప్రచార రథం ఉంచి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాల తో పాటు భవిష్యత్తులో చేసే సంక్షేమ పథకాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరించారు. ఒకే చోట రెండు రథాలు పెట్టిన ప్రచారం చేయడంతో ప్రజలు ఆసక్తిగా గమనించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య హోరా హోరి పోరు ఉన్నట్టే.. ప్రచార రథలు కూడా పోటా పోటీగా పెట్టారని స్థానికులు చర్చించుకోవడం గమనార్హం.



అభివృద్ధి చేసిన అవకాశం ఇవ్వండి

- మరింత అభివృద్ధికి కృషి చేస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



నవతెలంగాణ-కోట్‌పల్లి

మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్‌చేట్‌పల్లి తండా, కంకణాలపల్లి, కరీంపూర్, నాసన్‌పల్లి, నాసన్‌పల్లి తండా, మోత్కుపల్లి, బార్వాద్ తండా, మద్గుల్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. గతంలో పాలించిన వ్యక్తులు బయటి వారని తాను పక్కా లోకల్ అని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి కంకణం కట్టుకున్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, పిఎసిఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి,



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరీంపూర్ సర్పంచ్ సుందరి అనీల్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, సర్పంచ్ చవాన్ కవిత మోహన్ సింగ్, పద్మ నాగార్జున రెడ్డి, చంద్రకళ, పాండురంగారెడ్డి, ఎంపీటీసీ బందయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్ బాబు నాయక్, శ్రీనివాస్, నాయకులు పరుశారం నాయక్, దేవిజా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'సువిధ'తో సులభం

- 48 గంటల్లో ప్రచారాలకు అనుమతులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికల ప్రచారానికి సంబంధించి సమావేశం నిర్వహించాలంటే ఇది వరకు తెల్ల కాగితంపై రాసి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అధికారులకు సమయం దొరికినప్పుడు అనుమతులు ఇచ్చేవారు. ఇది నాయకులకు చాలా ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు అది కాస్తా చాలా సులువుగా మారింది. ఇందుకు ఎన్నికల సంఘం 'సువిధ' యాప్ను ప్రవేశపెట్టింది. ప్రచార అనుమతుల జారీకి అధికారుల వద్దకు వెళ్లాల్సిన పని లేదు. యాప్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేస్తే అనుమతులు జారీ చేస్తారు. వచ్చే రోజుల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగనుంది. నామినేషన్ వేయగానే అభ్యర్థులు సభలు, సమావేశాలపై దృష్టి సారిస్తారు. ర్యాలీలతో హోరెత్తిస్తారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు ఎన్నికల సంఘం ప్రచార పర్వంలో నిబంధనలు విధించింది. అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. దీనికి సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఇలా చేయాలి..

తమ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి సువిధ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. సమావేశం నిర్వహించే వివరాలతో పాటు తమకు ఎ విధమైన అనుమతులు కావాలో వాటిని యాప్‌లో నమోదు చేయాలి. అనుమతులకు సంబంధించి మీ-సేవలో చలానా చెల్లించాలి. మీ సేవలో చెల్లించిన చలానా రసీదు, సువిధలో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేయాలి. దరఖాస్తు ఎన్నికల అధికారులకు చేరిన 48 గంటల్లోనే ఎలాంటి జాప్యం చేయకుండా అనుమతులు జారీ చేస్తారు. ఏదైనా పరిస్థితిలో జాప్యం జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

వీటన్నింటికి అవసరమే..

ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు.. ఇంటింటి ప్రచారానికి, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించేందుకు సభా నిర్వహణ, సమావేశాల ఏర్పాటు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాల ఏర్పాటు, లౌడ్ స్పీకర్లు, జెండాలు, పోస్టర్ల వినియోగం పెరుగుతోంది.

నా వల్ల కాదు

కంఠం కోసెయ్యండి నాది
పదవిస్తే చిడతల పెదాలతో
భజనలు నా వల్ల కాదు
భుజాలు నరికేయండి నావి
పూటకో జెండా మోయడం
నా వల్ల కాదు
విరిచేయండి నా కాళ్ళు
పనికిరాని పాదయాత్రలు
నా వల్ల కాదు
సీసం పోయండి నా చెవుల్లో
మోసపూరిత ప్రమాణాలు
వినడం నా వల్ల కాదు
పెరికేయండి నా కళ్ళు
ఈ కుర్చీల ఆట చూడడం
నా వల్ల కాదు
ఉరితీయండి నన్ను
అధికారుల చేతుల్లో
కీలు బొమ్మలాగా
ఆడటం నా వల్ల కాదు

- కీర్తి ఇనుగుర్తి

నవతెలంగాణ
3
రంగారెడ్డి
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

కసిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ద తుగా విస్తృతం ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని ఆకుతోటపల్లి, సింగంపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్య క్రమంలో రావిచేడ్ గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్, బేకుల రాంరెడ్డి, సంతోష్ కుమార్, నర్సింహ, రాజు, రమేష్, శంకర్, అంజయ్య, సీహెచ్ నరేష్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఇంటింటికీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కసిరెడ్డి నారాయణరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు.

ప్రధానోపాధ్యయులు శ్రీనివాస్ బాబు మృతి



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ళపల్లి గూడ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ బాబు ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన మృతి పట్ల టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. అనం తరం టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండీ.అజ్మత ఖాన్ మాట్లాడుతూ శ్రీనివాస్ బాబు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్‌కు మార్గదర్శం చూపారని గుర్తు చేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బాల్ నాయక్, గౌరవ అధ్యక్షులు తుల్జీ రాం, సభ్యులు శ్యామల, యాదయ్య, రవీందర్ రాజు, లాలగారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం

- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి
- పెంజర్లలో ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీ



నవతెలంగాణ-కొత్తూరు

నిరుపేదలకు ప్రభుత్వం అందించిన భూము లను కాపాడి తిరిగి వారికి అందించి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పెంజర్ల గ్రామంలో షాద్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ వసుంధరమ్మ, ఎంపీటీసీ దేశాల అంజమ్మ, వార్డు సభ్యులు, ఇతర బీఆర్ఎస్ నాయ కులు దేశాల రమేష్, నందిగామ సుధాకర్, ఉప సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ రమేష్‌తోపాటు ఇతర యువజన సంఘాలకు చెందిన యువకులు తదితరులు కలిసి కాంగ్రెస్‌లో చేరారు. వీరందరికీ ప్రతాప్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్‌లు కలిసి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు వీర్లపల్లి శంకర్‌ను బలపరిచి గెలిపించే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. సౌమ్యుడైన వీర్లపల్లి శంకర్‌ను తమ బిడ్డ లాగా అక్కున చేర్చుకుని గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల కోసం పనిచేసే శంకర్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. శంకర్ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాటా ్లడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని విమ ర్శించారు. దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్రూం ఇండ్లు, దళితబంధు ఇలా అనేక హామీలిచ్చి, ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలా శ్రావణ్‌రెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ జంగాగూడెం సుదర్శన్‌గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ చిర్రా సాయిలు, మామిడి భీమ్‌రెడ్డి, సర్పంచ్ అంబటి ప్రభాకర్, నాయకులు ఎమ్మె సత్తయ్య, మామిడి రాజేందర్‌రెడ్డి, నవీన్ చారి, ఆగిరి రవికుమార్ గుప్తా, మామిడి సిద్ధార్థ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఈ దుల్ల జగన్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరినట్టు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూతన గంటి సదా నందం, గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఐదేండ్ల క్రితం బీఆర్ఎస్ నుంచి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పోటీ చేసిన ఈదుల్ల జగన్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. వచ్చే వారం రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగనున్నాయని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాదర్ సత్తయ్య, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ మల్లేష్, అబ్బగ్వర్ శాంతమ్మ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లాటి జయనందం, లింగంపల్లి ఉప సర్పంచ్ మంచిరెడ్డి స్వాతి విష్ణువర్ధన్‌రెడ్డి, బూరుగు కృష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ క్యాంపియన్ రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్‌గా గజ్జి రామకృష్ణ



నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ క్యాంపియన్ రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్‌గా మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ నియమి తులయ్యారు. శుక్రవారం కాంగ్రెస్ క్యాంపియన్ రాష్ట్ర కమిటీ చైర్మెన్ మధుయాష్కిగౌడ్ ఆయ నకు నియామక పత్రాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పార్టీ నాయకులు వేదిరే యోగేశ్వర్ రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్ల ఆశీస్సులతో తనకు పదవి బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ బాధ్యతలు అప్పగించిన మధుయాష్కిగౌడ్‌కు, గజ్జి రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశా భావం వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని కోరారు.

ప్రజల మధ్య ఉండే అభ్యర్థినికే మా మద్దతు

- వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు మాదగొని జంగయ్యగౌడ్



నవతెలంగాణ-మంచాల

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మధ్య ఉండే అభ్యర్థికే మా మద్దతు ఇస్తామని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు మాదగొని జంగయ్య గౌడ్, మండలాధ్యక్షులు నేనావత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన తెలంగాణ రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి చేయడానికి వైఎస్ఆర్ అభిమానులు చాలా మంది ఉన్నారని తెలిపారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల బరిలో లేకపోవడంతో ఏదో ఒక పార్టీకి ప్రజల మధ్య ఉండే అభ్యర్థికి మద్దతు ఇస్తామన్నారు. అంత ేకాకుండా పార్టీ నాయకులతో, కార్యకర్తలతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు సపవట్ రామా రావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ మీడియా సెల్ రాష్ట్ర జాయింట్ కోకన్వీనర్‌గా కప్పాటి శివరామకృష్ణ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ కాంగ్రెస్ మీడియా సెల్ రాష్ట్ర జాయింట్ మీడియా కో కన్వీనర్‌గా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామా నికి చెందిన కప్పాటి శివరామకృష్ణారెడ్డిని శనివారం నియమితులయ్యారు. ఆలిండియా యూత్ కాంగ్రెస్ మీడియా సెల్ ఇన్‌చార్జి వరుణ్ పాండే ఆదేశాల మేరకు శనివారం ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ మీడియా సెల్ అధ్య క్షులు సీఎచ్. శైలేంద్ర గాంధీభవన్‌లో శివరామకృష్ణారెడ్డికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కప్పాటి శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనను ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ మీడియా సెల్ జెయింట్ కన్వీనర్‌గా నియ మించినందుకు ఆలిండియా యూత్ కాంగ్రెస్ మీడియా సెల్ ఇన్‌చార్జి వరుణ్ పాండే ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ మీడియా సెల్ అధ్యక్షులు శైలేంద్రకు, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అల్లువార్ శ్రీ క్రిష్ణ సురబి దివేది, సయ్యద్ ఖలీద్ హైమద్,రమేష్ బాబు ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఉన్నత చదువులకు ఉప్పల ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పాతకోటతండా గ్రామానికి చెందిన పల్యావత్ సిద్ధుకు ఐఎస్ కోచింగ్ నిమిత్తమై ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో రూ. 20 ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యులు కొర్ర తావుర్య నాయక్ ద్వారా అందజేశారు. దీంతో సిద్ధు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత కోటతండా గ్రామం సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గోపినాయక్, యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, గోపాల్ నాయక్, రమేష్ నాయక్, ఉంల నాయక్, వచ్య నాయక్‌తండా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్



నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ మైనార్టీ నాయ కులు సయ్యద్ ఖలీల్ అన్నారు. శని వారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, యువత జీవనోపాధికి రూ.లక్షా, షాదీ ముబారక్, గురుకుల పాఠశాలలు, ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనాలు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసిన బీఆర్ఎస్‌కు మైనార్టీలు అండగా నిలిచి కల్వకుర్తి అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపిం చాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.డి.జహంగీర్, అబ్బు, మహబూబ్, మోహీజ్, షరీఫ్, ఫారూఖ్, బాబా, నసీరుద్దీన్, అఫ్సర్, హనీఫ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రెండో విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్ పటేల్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌లు హాజరై, ప్రారంభించారు. ఈ బస్సుయాత్రలో తాండూరు మండలం గుంత బాసుపల్లి సర్పంచ్ హాజరయ్యారు.

నవతెలంగాణ-తాండూర్ రూరల్



తాండూరు ప్రారంభించే కాంగ్రెస్ రెండో విడత బస్సు యాత్రకు కాంగ్రెస్ తాండూరు మండలం కరణ్ కోట గ్రామ యువకులు పార్టీ కార్యకర్తలు బయలుదేరారు. కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోయ అశోక్ కుమార్, సుధాకర్, గ్రామ యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తాండూరురూరల్

రసవత్తరంగా మహేశ్వరం రాజకీయం

- ముగ్గురు అభ్యర్థుల పోటీ
- కాంగ్రెస్ కార్యకర్తలలో గందరగోళం
- కాంగ్రెస్‌లో తెరపైకి కొత్త వ్యక్తి
- బీఆర్ఎస్సే అధికారంలోనికి వస్తుందని ధీమా : మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆ నాయకుల ప్రచారం
- ప్రజల నిర్ణయం ఎటువైపో..







నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పోటీ చేయనున్నారు. బీజేపీ అభ్యర్థిగా అందెల శ్రీరాములు యాదవ్ పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ తమకే అధికారం దక్కుతుందని బడంగ్ పేట మేయర్ చిగురింత పాజాత నరసింహ రెడ్డి, మూడు నెలల నుంచి మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ నుంచి నేనే పోటీ చేస్తానని కార్యకర్తలకు, నాయకులకు ప్రజలకు తెలిపారు. గ్రామాల్లో తనకే సీటు దక్కుతుందని ధీమాతో ప్రచారం నిర్వహించగా, అధిష్టానం తెరపైకి కొత్తగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కిచెన్న లక్ష్మారెడ్డికి రెండో విడత జాబితాలో పేరు ప్రకటించడంతో చిగురింత పారిజాత నరసింహరెడ్డి అయోమయంలో పడ్డారు. ఎంతో ఆశతో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా తెరపైకి కిచెన్న గారి లక్ష్మారెడ్డి పేరు ప్రకటించడంతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఏం చేయాలని అని మదన పడుతున్నట్టు సమాచారం. కాంగ్రెస్ అధిష్టానం తీసుకొన్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని మరికొంతమంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అంటున్నారు. మరి కొంతమంది కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ అధిష్టానం చిగురింత పారిజాత నరసింహారెడ్డికి మాట ఇచ్చి మోసం చేశారని అంటున్నారు. ముందు ముందు వేచి చూస్తే ఏంటో కాంగ్రెస్ నుంచి తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోనికి కాంగ్రెస్ పార్టే వస్తుందని నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ప్రచారంలో ముందు వరుసలో బీఆర్ఎస్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ అన్ని పార్టీల కంటే ముందే అభ్య ర్థులను ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలలో ప్రచారం పూర్తిగా చేశారు. మహేశ్వరం నియో జకవర్గంలో ఒక దఫా ప్రచారం అయిపోయింది. గ్రామాల్లో మండలాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాలు జరుగనున్నాయి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథ కాలను అమలు ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలు తమ వైపే ఉన్నారని మూడవసారి ముచ్చటగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేసు న్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో వందలాది కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసి చూపించారు. కందుకూరు మండలానికి లా కళాశాల, మెడికల్ కళాశాల, 450 పడకల ప్రభుత్వ ఆస్పత్రి మంజూరు చేశారు. మరోసారి అధికారం లోనికి వస్తే దాసర్లపల్లి గేటు వరకు మెట్రో రైలు ప్రారంభిస్తామని సీఎం కేసీఆర్ హామీనిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు అంటున్నారు. ఈ విషయాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి ముందుకు సాగుతున్నారు.

మహేశ్వరం బీజేపీ అభ్యర్థిగా అందెల శ్రీరాములు యాదవ్ కేటాయించడంతో ఆయన కూడా మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గం లో ప్రముఖ వ్యక్తులను కలుస్తూ తమకు మద్దతు తెలిపారని కోరుతూ హామీలు తీసుకుంటున్నట్టు తెలిసింది. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోనికి వస్తే బీసీ కులానికి చెందిన వారిని సీఎం చేస్తామని అమిత్ షా ప్రకటించారు. ఈయన కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయం రసవత్తరంగా మారనుంది. ముందు, ముందు ఏమి సమీకరణలు జరుగుతాయో వేచీ చూడాలి మరి.

చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-షాద్‌నగర్

చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పాలనకు ప్రజలు స్వస్తి పలకాలని మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 33 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్రపూరిత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ఏపీలో చంద్రబాబు నాయుడుకి వస్తున్న ప్రజాదారణ చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓర్చుకోలేకోలేకనే కుట్రపూరితంగా ఆయనను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ అరెస్టు ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు మాచారం వెంకటయ్య గౌడ్, ఎల్. రమేష్ గౌడ్, ఎల్. మల్లేష్ గౌడ్, లక్ష్మయ్య, హాజీ పల్లి మాజీ సర్పంచ్ జంగమ్మ, వెంకటయ్య, అంజయ్య, కావలి నరసింహులు, ఎండి మహమ్మద్, భాస్కర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ఈశ్వరరావు, ఎండి రుక్మద్దీన్, బి రాములు గౌడ్, అనంతయ్య, వేముల ఆంజనేయులు, జగన్ పాల్గొన్నారు.

అవేర్ హాస్పిటల్‌కు సంబంధించిన నాలుగెకరాలు స్థలం అమ్మొద్దు

- ఆస్పత్రి భూమిని కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికుల ధర్నా



నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని అవేర్ హాస్పిటల్ సంబంధించిన 4 ఎకరాలు అమ్ముతున్నారనీ, తక్షణమే ఆ అమ్మకాలు ఆపాలని అవేర్ సంస్థ సభ్యుడు హర్యా నాయక్, దేవునిపడకల్ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనిపైన ఉమ్మడి పడకల్ రెవెన్యూ పరిధిలోని దేవునిపడకల్ ఎస్టి, ఎస్సీ, బీసీ మైనార్టీ పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తామని చెప్పి, ఇక్కడి రైతులకు ఆరు ఎకరాలు దానం కింద ఇచ్చిన భూమిని అవేర్ సంస్థ అమ్ముకునేందుకు విలులేదనీ ప్రజలు ధర్నా చేపట్టినా, స్థానికంగా ఉన్న సర్పంచ్ పాల్గొనకపోవడం బాధాకరమన్నారు. ఆ భూమిని కాపాడేందుకు ఎందుకు సర్పంచ్ ధర్నాలో ఎందుకు పాల్గొనలేదని, మరేమైనా ప్రమేయం ఉండవచ్చుని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు వివరించారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఆస్పత్రిలోని ఆరెకరాల భూమిని కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమానికి పడకల్ సర్పంచ్ రమేష్, దేవునిపడకల్ ఉప సర్పంచ్ రాజమోని తిరుపతి, పడకల్ రైతు సంఘం అధ్యక్షులు అంజయ్యగౌడ్, వార్డు మెంబర్స్ వెంకటేష్, నర్సింహా, సత్యం, మల్లేష్, రాజు, మహేష్, స్వామి గౌడ్, పడకల్ రాములు, యాదయ్యగౌడ్, కృష్ణగౌడ్, మహిళలు యూవకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- యువజన కాంగ్రెస్ నాయకులు చేతాల సతీష్

నవతెలంగాణ-మంచాల



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని యువజన కాంగ్రెస్ నాయకులు చేతాల సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 14 ఏండ్ల నుంచి ఎమ్మెల్యే ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో నిధులు తేవడంలో వెనుకబడిపోయారని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారనీ, ఇబ్రహీంపట్నంలో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. కావున నియోజకవర్గ ప్రజలందరూ చెయ్యి గుర్తుకు ఓటేసి, మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కసిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్
- కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ఆర్ సీపీ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆమనగల్ పట్టణానికి చెందిన పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బాలాజీ సింగ్ తదితరులుతో కలిసి ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువాలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ, తెచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలన్నారు. అంతకు ముందు పార్టీలో చేరుతున్న పలువురు నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి గెలుపు ఎప్పుడో ఖాయమైందని వారు పేర్కొన్నారు. మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు గౌస్ మైనొద్దీన్, ఖలీల్, షర్ఫుద్దీన్, ఖాదర్ ఖాద్రీ, ఖాదర్, కృష్ణనాయక్, రహీం, కరీం, వస్పుల శ్రీకాంత్, నాసర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
వికారాబాద్
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

సేవాలాల్ మందిరంలో పూజ



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల పరిధిలోని బార్వాద్ తండా, మద్దుల్ తండాల్లో ఉన్న సేవాలాల్ మందిరంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆనంద్ పూజ నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చవాన్ కవిత మోహన్ సింగ్, ఉపసర్పంచ్ బాబు నాయక్, తండావాసులు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాదానికి గురైన స్థలాన్ని పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో అగ్ని ప్రమాదానికి గురై కూరగాయల షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, బాధితులను పరామర్శించి అందరికీ తగిన న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు.

పరాయి వ్యక్తులను తాండూరు నుంచి తరిమికొట్టాలి

- ఎన్నికల్లో తాండూరు పౌరుషాన్ని చూపిద్దాం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- పైలట్ 2వ రోజు పాదయాత్రకు విశేష స్పందన



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నుండి పరాయి వ్యక్తులను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ పట్టణ కేంద్రంలోని మల్‌రెడ్డిపల్లి, ఇందిరానగర్, వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. పాదయాత్రలో ప్రజలు ఎమ్మెల్యేతో కలిసి నడిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల కోసమే తాండూరులో పరాయి వ్యక్తులు వాలిపోయారు అన్నారు. ఈనాడు తాండూరు అభివృద్ధి కోసం పట్టించుకోని నాయకులు నేడు ఎన్నికల లబ్ది కోసం తాండూరు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొనుగోలు కేంద్రం పెట్టి డబ్బు సంచులతో రాజకీయం చేయాలనుకుంటున్నారన్నారు. ఇన్ని రోజులు తాండూరు మొహం చూడని వ్యక్తులు ఇప్పుడు తాండూరు బాగు చేస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. నేను తాండూరు బిడ్డను చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మీ ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల్లో తాండూరు పౌరుషాన్ని చూపిద్దామని పరాయి వ్యక్తులను తరిమి కొట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ శ్రీనివాస్ చారి, నాయకులు అప్పు నయీమ్, జుబేర్ లాల, టిప్పు సుల్తాన్, భాను కుమార్, రాజన్ గౌడ్, ఇంతియాజ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూరిపల్లి చెక్‌పోస్ట్ దగ్గర పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీ ఎత్తున నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వేరు వేరు వ్యక్తుల నుండి రూ.3 లక్షల 36వేల నగదుతో పట్టుబడ్డారని, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై భరత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రూ.7 లక్షల 76 వేల నగదును సీజ్ చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు పట్టుబడితే నగదుకు సంబంధించిన రసీదు బిల్లులను చూయించాలని తెలిపారు.

అగ్ని ప్రమాదానికి గురైన స్థలాన్ని పరిశీలించిన అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కూరగాయల మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని ప్రభుత్వ విప్ గాంధీ పరిశీలించారు. గాంధీ మాట్లాడుతూ.. అగ్నిప్రమాదం వలన కూరగాయల షాపులు కాలిపోవడం చాలా బాధాకరమైన విషయమని, ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్యపడకూడదని, ధైర్యంగా ఉండాలని, వారికి అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చింత కింది రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, పద్మారావు, కృష్ణ యాదవ్, ఖాజా పాషా, రవి యాదవ్, పవన్, ఫక్రుద్దీన్ , అజీమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో కర్నాటక రైతుల ర్యాలీ





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో శనివారం కర్నాటక రైతులు కొందరు హల్చల్ చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఫ్లకార్డు ప్రదర్శిస్తూ కొడంగల్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న కొందరు స్థానిక కాంగ్రెస్ నాయకులు వారిని అడ్డుకొని ఫ్లకార్డు చించివేశారు. దీంతో కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకోగా పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం జరిగి కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఎన్నికల సమయంలో స్థానికేతరులకు నిరసనల కోసం ఎలా అనుమతులు ఇస్తారంటూ పోలీసులను ప్రశ్నించారు. రైతుల నిరసనకు పోటీగా కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. గొడవ పెద్దదవుతున్న క్రమంలో కర్ణాటక నుండి వచ్చిన వ్యక్తులు ఫ్లకార్డులను మార్కెట్ యార్డులో వదిలేసి వెళ్లిపోయారు. కర్ణాటక నుండి వచ్చిన వారిలో కొందరు తమ వాహనంలో వెళ్లిపోగా ఐదుగురు మాత్రం పరిగిలోనే మిగిలిపోయారు. వారిని కాంగ్రెస్ నాయకులు గుర్తించి ప్రశ్నించగా అసలు కథ బయటపడింది. వీరంతా రూ.300 కూలి కోసం ఓ ఏజెంట్ ద్వారా రైతుల వేషంలో పరిగికి వచ్చామని తెలిపారు. వారు ఎలా చెబితే అలా చేశామని, చివరకు వాళ్ళు తమను ఇక్కడే వదిలి వెళ్లిపోయారని వాపోయారు.

కర్ణాటకలోని కోట్రిక నుండి వచ్చామని రూ.300 ఇస్తామని వాహనంలో ఎక్కించుకొని తీసుకువచ్చారని తెలిపారు. తమను పనిచేసుకున్నాక వదిలి వెళ్లిపోయారని కర్ణాటక వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటకలో కరెంటు బాగానే వస్తుందని, నెలకు రూ.2 వేల పింఛన్ ఇస్తున్నారని, బస్సులో ఫ్రీగా తిరుగుతున్నామని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తమను బెదిరించి ఇలా చెప్పించారని రైతులు మాట్లాడుతున్న వీడియోను బీఆర్ఎస్ నాయకులు విడుదల చేశారు.

ఎన్నికల్లో సీపీఐ అనుసరించే విధానాలపై సమావేశం



నవతెలంగాణ-కొడంగల్

ప్రస్తుత తెలంగాణ సాధారణ ఎన్నికల్లో కొడంగల్‌లోని నియోజకవర్గ కార్యాలయంలో సీపీఐ కొడిద్ గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎండీ ముస్తఫా అధ్యక్షత వహించగా కొడంగల్ మండల కార్యదర్శి శ్యాంసుందర్, సీపీఐ సీనియర్ నాయకులు ఇందనూరు బషీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుత తెలంగాణ సాధారణ ఎన్నికల్లో సీపీఐ అనుసరించ వలసిన విధివిధానాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో కొడిదు గ్రామశాఖకార్యదర్శి, గ్రామశాఖ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపిద్దాం

- ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్యే ఆనంద్ ఆరోపణలు సరికాదు
- మండలంలో 3 రోజులు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నికల ప్రచారం
- మండలాధ్యక్షుడు రవీందర్



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేసి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని మండలాధ్యక్షుడు రవీందర్, బ్లాక్ 2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జి రాములు, ఎం రామేశ్వర్‌లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీ ఆర్ ఎ స్ ఎమ్మెల్యేను అభివృద్ధిపై గ్రామాల్లో ప్రజలు అడ్డుకుంటే గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదని కాంగ్రెస్ కార్యకర్తలపై నాయకులపై వేధింపులకు దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని వారన్నారు. ప్రసాద్ కుమార్ పై అభిమానంతోనే ప్రజలు తండోపతండాలుగా ఆయన సమావేశాలకు హాజరై మద్దతు పలుకుతున్నారని అన్నారు. 29,30,31 తేదీల్లో మండలంలోని 11 గ్రామాల్లో జరిగే ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ప్రసాద్ కుమార్ పాల్గొంటున్నారని కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి రాములు యాదవ్, మర్రి కృష్ణారెడ్డి, నాగేష్, సంజీవ రెడ్డి, ప్రభాకర్, గోపాల్, ప్రభాకర్ రెడ్డి, సాయి కుమార్, నరసింహారెడ్డి, అబ్రహం, ఆనందం, నరసింహారెడ్డి, రాఘవేందర్, సర్వేశ్వర్, జనార్దన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వడ్ల వెంకట్, గోపాల్ నాయక్, అశోక్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో వాల్మీకి జయంతి



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు బోయ రవి, బోయ సాయిలు, బోయ మొగులయ్య, నరసింహులు, ఆనందం, రమేష్, శివ, రాజు, సాయిలు, వెంకటయ్య, ఎల్లయ్య, శ్రీశైలం, గణేష్, నరేష్, శీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



నవతెలంగాణ-దోమ
మండల పరిధిలోని బడేంపల్లికి చెందిన అంజిలాపురం రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5 వేల అందజేశారు. సర్పంచ్ పాశం కవిత శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ బుగ్గప్ప, సిద్దప్ప, లక్ష్మయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఇద్దరు మృతి



నవతెలంగాణ-కొడంగల్
విద్యుత్ షాక్ తగిలి శనివారం దౌల్తాబాద్ మండలంలో ఇద్దరు రైతులు మృతి చెందారు. విద్యుత్ షాక్ తగిలి రైతులు మృతి చెందిన ఘటన దౌల్తాబాద్ మండలం ఎల్జి తండాలో శనివారం జరిగింది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్జి తండాకు చెందిన చెందిన రైతు సభావాత్ చందర్(49), దేవరపసల్ వాద్ గ్రామానికి చెందిన నట్ట వెంకటప్ప (54) పొలం వద్దకు వెళ్లి బోరు మోటరు నడవక పోవడంతో ఆన్ చేసే క్రమంలో కరెంటు షాక్ రావడంతో సభవత్ చందర్‌కు కరెంట్ షాక్ రావడంతో రక్షించడానికి ప్రయత్నించిన వెంకటప్పకు రావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

రోహిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకూ ప్రచారం



నవతెలంగాణ-కోట్‌పల్లి
మండల కేంద్రంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని పార్టీ మేనిఫెస్టోను వివరించారు. మరోసారి రోహిత్ రెడ్డికి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, తదితరులున్నారు.

అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిలుగా వడ్లనందు, కమల్ రెడ్డి



నవతెలంగాణ-ధారూరు
మండల బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిలుగా వడ్లనందు, కమల్ రెడ్డిని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రకటించారు. మండల పరిధిలోని గ్రామాలైన అవుసుపల్లి, కుక్కిందా, కొండాపూర్ కలాన్, ధర్మపురం, నర్సాపూర్, గడ్డమీద గంగారం గ్రామాల్లో వారు పర్యటించి మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తితో ఉన్నారని కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ రెండోసారి విజయం సాధిస్తారని దీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజునాయక్ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి దారురు మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్ రాజ్‌గుప్తా వైస్ ఎంపీపీ విజయ నాయక్, సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





నవతెలంగాణ-పరిగి
కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. బీసీబంధు, దళిత బంధు వంటి పథకాలతో ఎంతోమంది ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ మునీర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, నాయకులు గౌస్ పాషా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి



- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, బ్లాక్ బి.అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ ,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజనేయులు ముదిరాజ్
- 6 గ్యారెంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కుల్కచర్ల
బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందేనని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి, బ్లాక్ బి.అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంజనేయులు ముదిరాజ్ అన్నారు. శనివారం మండలం రాంపూర్‌లో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలుచేసే 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం ముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, కనకం మొగులయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రులే ఆదర్శం



- సెక్టోరియల్ అధికారి రజిని ఎంఈఓ గోపాల్

నవతెలంగాణ-నవాబుపేట్
విద్యార్థులకు తల్లిదండ్రులు ఆదర్శప్రాయంగా నిలవాలని సెక్టోరియల్ అధికారి రజిని ఎంఈఓ గోపాల్ అన్నారు. మండల పరిధిలోని ఎక్మామిడిలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సెక్టోరియల్ అధికారి రజని, మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ..పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శప్రాయంగా నిలవాలని టీవీలకు సెల్ ఫోన్‌లకు ఇచ్చే సమయంలో కనీసం గంట సమయం పిల్లల కోసం కేటాయించాలన్నారు. 10 నిమిషాలు పాఠశాలలో జరిగిన విషయాలపై చర్చించాలన్నారు. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఒక పక్క స్థలం కేటాయించాలని చదువుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఉపాధ్యాయుల టీంవర్క్ బాగుందని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరి శోభ, ప్రధానోపాధ్యాయులు అనంత పద్మనాభరావ్ ఉపాధ్యాయ బృందం గోపాల్ రెడ్డి, విజయలక్ష్మి, రూతమ్మ ఆఫ్రిన్ జహాన్ విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మర్పల్లి
మండలంలోని తుమ్మలపల్లి గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీల నుండి 50 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు మండల ఉపాధ్యక్షుడు అశోక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అభివృద్ధి చూసే పార్టీలో చేరుతు న్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్‌లోకి జయరాజ్, మల్ల య్య, ప్రశాంత్, వెంకటేష్, పెంటయ్య, నర్సింలు, గొల్ల సతీష్, నగేష్, కాజా, వెంకటేష్, యాకూబ్, ప్రవీణ్, మోహన్, కుమార్, మోహిన్, రాచయ్య పార్టీలో చేరారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజి సర్పంచ్ దాస్ గౌడ్, సర్పంచ్ మంచేందర్, సీనియర్ నాయకులు కర్నె రాజు, రాచీరెడ్డి, దత్తు, జయరాజ్, బస్వారాజ్ ప్రసాద్ గౌడ్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

c m y k

విద్యార్థులు సాంకేతికతను పెంచుకోవాలి

- స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి



నవతెలంగాణ-గండిపేట్

విద్యార్థులు సాంకేతికతను పెంచుకోవాలని స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి అన్నారు. శనివారం గండిపేట్ మండలం నార్సింగి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ వర్డ్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య వ్యవస్థ సైబర్ నేరాలను అదుపు చేయాలన్నారు. మోసాల నుంచి మనల్ని మనం రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి రాంరెడ్డి, హెడ్ మాస్టర్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

నిర్వహణ పనుల కారణంగా పాలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 11కేవీ జయభేరి ఫీడర్, ఏపీహెబ్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఏపీహెబ్ కాలనీ, డాగ్ పార్క్ ప్రాంతం, రాడిసన్ హెూటల్, మెరిడియన్ హెూటల్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.


'మర్రి' దారెటు..?

- పోటీనా.. వేరు కుంపటా..
- అనుచరులతో అభిప్రాయం మేరకు నిర్ణయం
- సమాలోచనలో పడిన అంసంతృప్తి నేతలు
- కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అంతర్మథనం
- దారెటో తెలియక అనుచరుల అయోమయం

'త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో వామపక్షాల మద్దతు కలిసి వస్తుంది. గెలుపు వాకిట్లో ఉన్నాం. ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. కొద్దిగా కష్టపడితే గెలుస్తామన్న ధీమా.' ఇంకేముంది అధిష్టానం వద్ద పైరవీలు చేసి టికెట్ తెచ్చుకోవడం కోసం ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నేతలు తీవ్ర ప్రయత్నం చేశారు. అయితే ఆశావహుల నోట్లో పచ్చి వెనకాయ పడ్డట్టయింది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటించడంతో ఆ పార్టీ అభ్యర్థి ఎవరో తేలిపోయింది. ఇప్పుడేం చేయాలి? ఆ పార్టీ ప్రకటించిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలా? వేరే కుంపటి పెట్టాలా? లేదా ప్రత్యర్థి పార్టీకి లోపాయికారిగా మద్దతు ఇచ్చి సొంత పార్టీ అభ్యర్థిని ఓడించాలా? అని టికెట్ ఆశించి భంగపడిన నేతల్లో తొలుస్తున్న ప్రశ్న. అసంతృప్తులు పార్టీ అభ్యర్థిని కలుపుకుపోతారా? లేక టికెట్ రాని వారు వేరే కుంపటి పెట్టి పోటీ చేయడమా? తేలాల్సి ఉంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం 1952లో ఏర్పడినప్పటి నుంచి 1983లో జరిగిన ఉప ఎన్నికలను కలుపుకుని 17 సార్లు ఎన్నికల నిర్వహించారు. ఎనిమిది సార్లు కాంగ్రెస్ విజయం సాధించగా, నాలుగు పర్యాయాలు టీడీపీ, మూడు పర్యాయాలు సీపీఐ(ఎం), ఒకసారి బీఆర్ఎస్ విజయం సాధించింది. అత్యధికంగా కాంగ్రెస్ గెలిచినప్పటికీ చివరి ఎమ్మెల్యేగా 1983 నుంచి 1985 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏజే కృష్ణ పని చేశారు. ఆ తర్వాత సీపీఐ(ఎం), టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు విజయం



సాధిస్తూ వచ్చాయి. 2004 లో కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా సీపీఐ(ఎం) అభ్యర్థిగా మస్కు నర్సింహ విజయం సాధించారు. 2004 సీన్ 2023లో పునరావృతమైంది. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు ఆ పార్టీలోని అనేక మంది పోటీపడ్డారు. ప్రధానంగా మర్రి నిరంజన్‌రెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌గౌడ్ పోటీ పడ్డారు. కానీ అధిష్టానం మాత్రం మల్‌రెడ్డి రంగారెడ్డి వైపు మొగ్గు చూపింది. ఈ తరుణంలో కొత్త కుర్మ శివకుమార్ మాత్రం మల్‌రెడ్డి రం గారెడ్డితో కలిసిపోయారు. ఆయన సతీమణి కొత్తకు ర్మ మంగ శనివారం మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మనస్థాపనలో మర్రి నిరంజన్ రెడ్డి

హస్తం గుర్తుపై పోటీ చేసేందుకు మర్రి నిరంజన్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేశారు. ఆయన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఆదిభట్ల సర్పంచ్‌గా, కప్పాడు ఎంపీటీసీగా పోటీ చేసి ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రసుత్తం ఆయన సతీమని నిత్యా మంచాల జడ్పీటీసీగా, ఆయన ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పావులు కదుపుతూ వచ్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పేరుతో ముందుకు సాగారు. అందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులు ఉండడంతో టికెట్ వస్తుందని భావించారు. కానీ చివరి నిమిషంలో ఆయనకు ఆశ భంగం తప్పలేదు. వైరీ వర్గంగా ఉన్న మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి అధికార బీఆర్ఎస్‌ను ఓడించేందుకు పోరాటం చేస్తారా? లేక వేరుకుంపటి పెట్టి రెబల్ అభ్యర్థిగా బరిలో నిలుస్తారా అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల్లో తన అనుచరులతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రకటించే అవకాశాలున్నాయి.

కాంగ్రెస్‌కు రెబల్‌గా అత్యధికలు

కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన వారు రెబల్‌గా బరిలో నిలిచే అవకాశాలున్నా యి. ప్రధానంగా నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి సైతం ఇప్పటికే తన ఎన్నికల ప్రచార రథాలను సిద్ధం చేసుకున్నారు. ఇక ఆయన అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని తన అనుచరులతో అంతర్గత సమావేశం నిర్వహిం చినట్లు తెలుస్తోంది. పోటీకే సిద్ధమవుతున్నట్లు సమాచారం. దాంతో కాంగ్రెస్ అభ్యర్థికి ఇద్దరు రెబల్స్ పోటీలో ఉంటే అవకాశాలున్నాయి.

దేవా ఫుట్ వేర్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ దేవా ఫుట్ వేర్ చెప్పుల దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ మంటలతో దేవా ఫుట్‌వేర్‌లో ఉన్న చెప్పులు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధం అయ్యాయి. సుమారు రూ.నాలుగున్నర లక్షల విలువైన చెప్పులు ఇతర వస్తువులు దగ్ధమైనట్టు నిర్వాహకులు తెలిపారు. మధ్య రాత్రి చెలరేగిన మంటలకు చుట్టుపక్కల దట్టమైన పొగలు అలముకోవడంతో స్థానికులు చూసి చెప్పుల దుకాణం యజమానులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే వారు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేస్తే ఫైర్ ఇంజన్లు వచ్చాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. భారీగా ఆస్తి నష్టం జరిగిందని, తమను ఆదు కోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానం చేసిన పోలీసులు



నవతెలంగాణ-శంషాబాద్

పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని సైబరాబాద్ సీపీ కార్యాలయంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ్‌కుమార్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. వీరిని సీఐ ఏ.శ్రీధర్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

(మొదటి పేజీ తరువాయి)



మోడీ అన్నాడని గుర్తు చేశారు. కర్నాటకలో గృహలక్ష్మీ పథకం కింద కోటీ 10 లక్షల మంది మహిళలకు రూ.రెండు వేలు ఇస్తున్నామని తెలిపారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి 10 కిలోల బియ్యం ఇస్తున్నామని, మహిళలకు బస్సు సౌకర్యం ఫ్రీగా కల్పిస్తున్నామన్నారు. తుక్కుగూడ సభలో మల్లికారున ఖార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. యువ వికాసం పేరుతో చదువుకునే విద్యార్థులకు ఐదు లక్షల కార్డు ఇస్తామన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి 6 గ్యారెంటీ పథకాలను వివరించాలని సూచించారు. రామ్మోహన్‌రెడ్డిని 25 వేల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చి, నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నాడని విమర్శించారు. తండ్రి, కొడుకులు వేల ఎకరాలలో ఫామ్ హౌస్‌లో నిర్మించుకుని, రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ద్వారా జిల్లాలోని చివరి ఎకరం వరకు నిరందించేందుకు శిలాఫలకం వేశారన్నారు. కానీ కేసీఆర్ దానిని తన ప్రాంతానికి తన్నుకుపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడ్డ రాష్ట్రంలో ఉద్యోగాలు, పరిగికి గోదావరి జలాలు, రైతులకు రుణమాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏవీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశాడన్నారు. పరిగి ఎమ్మెల్యే దేవుని మాన్యాలను కబ్జా చేస్తూ గుడిని గుడిలో ఉన్న లింగాన్ని మింగేటోడని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించామని తెలిపారు. వ చేయి గుర్తుకు ఓటు వేసి రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

డీసీసీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు రియల్ ఎస్టేట్ తప్ప పరిగి అభివృద్ధి పట్టదని విమర్శించారు. సీఎం కేసీఆర్ వికారాబాద్ జిల్లా అభివృద్ధికి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు రానివ్వకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇక్కడున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గెలిపిస్తే ఒక రోజు మొత్తం ఇక్కడే ఉండి అభివృద్ధి చేస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా రాలేదని విమర్శించారు. రెండేండ్లలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీరు తీసుకు వచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పి, ఐదేండ్లు గడుస్తున్నా ఒక్క పని కూడా ప్రారంభించలేదని ఆరోపించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





మంచిరెడ్డి విజయాన్ని ఆపలేరు

- మార్కెట్ డైరెక్టర్ మాజీ ఏనుగు బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం బరిలో ఎంత మంది నిలిచినా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల మహేష్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. 15 ఏండ్లలో ఇబ్రహీంపట్నం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత ఇబ్రహీంపట్నం రూపురేఖలే మారిపోయాయన్నారు. రోడ్ల వ్యవస్థ మెరుగు పడిందన్నారు. ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన రోడ్లను వేసుకోవాల్సిన అవసరముందన్నారు. అండర్ డ్రయినేజీ, సీసీరోడ్లు, పరిశ్రమలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మరోసారీ మంచిరెడ్డిని ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. లేకుంటే అభివృద్ధి మధ్యలోనే నిలిచిపోయే అవకాశాలున్నాయని చెప్పారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గరిగె శేఖర్ గౌడ్, ఏదుల్ల అశోక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
రంగారెడ్డి
8
ఆదివారం | అక్టోబర్ 29 2023 | www.navatelangana.com

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పడకల్ గ్రామంలో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సీవో ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులు నుంచి నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అధికారుల లెక్కల ప్రకారం మండలంలో 2029 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ తేరేటి యాదయ్య మృతి



నవతెలంగాణ-యాచారం

యాచారం మాజీ సర్పంచ్ తేరేటి యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన రెండు పర్యాయాలుగా ప్రజా ప్రతినిధిగా పనిచేశారు. మొదట ఎంపీటీసీగా, ఆ తర్వాత సర్పంచ్‌గా గెలిచి ప్రజలకు సేవలు అందించారు. నిరంతరం యాచారం గ్రామ అభివృద్ధికి పాటుపడేవాడని స్థానిక ప్రజలు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్



నవతెలంగాణ-షాబాద్

డిసెంబర్ నెలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ అన్నారు. శనివారం చేవెళ్లలో నిర్వహించే విజయభేరి బస్సుయాత్రకు షాబాద్ నుంచి టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి భారీ ర్యాలీతో చేవెళ్లకు బైలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరు నమ్మినా నమ్మకపోయిన ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని అన్నారు. డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుందనీ, అర్హులందరికి సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సహాయం అందిస్తామన్నారు. ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ.2500 నగదు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. గడిచిన తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్‌తో సహా అందరు తెలంగాణను దోచుకున్నారని విమర్శించారు. నిరుపేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పాటుపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు రవీందర్, పెంటారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్‌నాయక్, అక్తర్‌పాష, గౌరీశ్వర్, సుభాష్‌రెడ్డి, రవి, బుచ్చయ్య, చెన్నయ్య, చిన్నయ్య యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకూ లిక్కర్ బ్యాన్ చేయాలి

- భారత ఎన్నికల సంఘానికి తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థి కొంతం మాధవరెడ్డి



నవతెలంగాణ-ఆదిభట్ల

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకూ లిక్కర్ షాపులను బ్యాన్ చేయాలని భారత ఎన్నికల సంఘానికి తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ, ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి కొంతం మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆదిభట్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో డబ్బు, మద్యం, అమలు కానీ హామీలనిస్తూ, మరోసారి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తున్నాయని అన్నారు. నిత్య అవసరాల ధరలు తగ్గించకుండా, మద్యం దుకాణాలు పెంచి, తాగుబోతు రాష్ట్రంగా మార్చి, పేపర్ లీకేజీలు చేస్తూ, నీరుద్యోగులను మోసం చేస్తూ , కాలయాపన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కురమేటి శేఖర్, ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు

- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్









నవతెలంగాణ-ఆమనగల్

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే గెలుపు ఖాయమని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామ పంచాయతీకి చెందిన జర్పుల లక్పతి నాయక్‌ను బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా, కడ్తాల్ మండల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యునిగా నియమిస్తూ లక్పతి నాయక్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

-బీఆర్ఎస్ లో చేరికలు

కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సమక్షంలో కడ్తాల కేంద్రానికి చెందిన వివిధ యువజన సంఘాల, పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ స్థానిక నాయకులతో కలిసి వారికి గులాబి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ జైపాల్ యాదవ్ ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, డైరెక్టర్ లాయఖ్ అలి, మండల ఉపాధ్యక్షులు లక్పతి నాయక్, ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, కంబాలపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

-జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి కడ్తాల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న కేసీఆర్ కు అందరు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

-బీఆర్ఎస్ నాయకుల ఇంటింటికీ ప్రచారం

ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ తోటగిరి యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్యానాయక్, ఎంపీటీసీ దోనాదుల కుమార్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, చలిచీమల సతీష్, శివకుమార్, ప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోకండి, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్



నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని కొండన్నగూడా, మెల్లగుడా, కొంగ గుడా, బూచిగుడా గ్రామాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కొండన్నగూడా గ్రామంలో ఇంద్రనగర్ గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తో ప్రజలకు ఒరిగేది ఏమి లేదని,ఆ పార్టీని నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో హామీలు ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. 60 ఏండ్ల లో జరగని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్న ఏండ్లలోనే చేసి చూపించామన్నారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే స్వర్ణ తెలంగాణగా మారడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో రాములు, అర్జున్, వెంకటయ్య, నరసింహులు, నిసార్, బాబు, సర్దార్ భీమా, వెంకటయ్య, సీతా రాము లు, నారాయణ, గౌడ్ నారాయణ, కృష్ణయ్య, గౌర య్య, కుర్మయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య ఉన్నారు.ఈ కార్య క్రమంలో రైతు సంఘం కో-ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, కొండన్నగూడా సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పాపయ్య యాదవ్, బుచ్చిగూడ మాజీ ఉప సర్పంచ్ యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి, సుష్మా రెడ్డి, అన్నా రం సర్పంచ్ రాములుగౌడ్ పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజుగౌడ్



నవతెలవంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజుగౌడ్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీమ్ భరత్ సమక్షంలో శంకర్‌పల్లి మండలంలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన 30 మంది కార్యకర్తలు శనివారం రాజగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి వారికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఎలాం టి అభివృద్ధి చేయలేదన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా రాజుగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయన్నారు. శంకర్ పల్లి మండలంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను నగరంలోని యాకత్పురా కార్వాన్‌లోని ప్రజలకు ఇండ్లు ఇవ్వడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. అర్హులైన లబ్దిదారులు శంకర్ పల్లి మండలంలో లేరా అని నిలదీశారు. మన మండలంలో నిర్మిం చిన ఇండ్లను, నగరంలోని ప్రజలకు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని, ఇది ఎంఐఎం, బీఆర్ఎస్‌లో లోపాయుక్త ఒప్పందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందనీ, అందరికీ అభివృద్ధి పథకాలు అందుతాయని హామీనిచ్చారు. ప్రజలందరూ కాంగ్రెస్ చేయ్యి గుర్తుకే ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నర్సింహ యాదవ్, కృష్ణ, ఉమేష్, గురువు, లక్ష్మణ్, రాఘవేందర్, సునీల్, 30 మంది మహిళలు తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు టీఆర్ఆర్ ఆర్థికసాయం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లికి చెందిన కాంగ్రెస్ వార్డ్ మెంబెర్ ముద్దం శ్రీనివాస్ యాదవ్‌తల్లి ముద్దం రాములమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేనందున తన తనయుడు టీ.రితిక్ రెడ్డి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలు అంతి రెడ్డి, ముద్దం బాల్ రాజ్ యాదవ్, మాల్ రెడ్డి, గుడిసె రాము, బసీర్, హైమాద్, పెరోజ్, కోళ్ల హన్మయ్య, గాజుల కాజా పాషా, ఉదరోన్‌పల్లి యాదయ్య, ఉవగుంట యాదయ్య ప్రవీణ్ యాదవ్, గాజుల ఉస్మాన్, అప్పగాళ్ల మహేష్, చేరకుపల్లి శ్రీను, బ్యాగారి ప్రభు, అప్పగాళ్ల రమేష్, సంద బీమయ్య, మంత్రి నర్సిములు, కుర్వ అంతమ్మ, జోగు యాదయ్య, కోళ్ల పండు, కోళ్ల వినేయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప

నవతెలంగాణ-కుల్కచర్ల

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ అన్నారు. శనివారం మండలం బండవెల్కిచర్ల గ్రామపరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరయ్యారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్



నవతెలంగాణ-తాండూరు

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. శనివారం పౌర్ణమి సందర్భంగా ఘానగాపూర్‌లోని శ్రీదత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. పౌర్ణమి పురష్కరించుకొని ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. పౌర్ణమి పురష్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు తదితరులు ఉన్నారు.



మండల పరిధిలోని బొంపల్లి గ్రామ హిందూ వాహిని కార్యకర్త ముద్దం. ప్రవీణ్ యాదవ్ నానమ్మ ముద్దం రాములమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకొన్న భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోత్కుర్ సర్పంచ్ కేశవులు, బీజేపీ జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు నర్సింహులు, కాళ్ళపుర్ నర్సింహులు, బొయిని ఆంజనేయులు, ముద్దం శ్రీనివాస్, ముద్దం మల్లేష్, ముద్దం రవీందర్, ముద్దం మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ


మాల పోరాట సమితి ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఇజ్జత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య మాట్లాడుతూ.. మాలలను అణచి వేసే ధోరణితో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అంటున్నా, రాజకీయ పార్టీల వైఖరిని తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక జనాభా కలిగిన మాలలకు ప్రభుత్వ పథకాల అమలులోను, రాజకీయంగాను తీరని అన్యాయం జరుగుతుందని, ఈ అన్యాయాలపై మాల సామాజిక వర్గాన్ని చైతన్యపరిచేందుకు మొదటగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నేడు ఆదివారం నుంచి బస్తి బాట చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి నిర్ణయించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ క్రింది డిమాండ్లను తీర్మానించింది. రాష్ట్రంలో అత్యధికంగా మాల జనాభా ఉన్న నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు 10 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని, ఎస్సీలలో అత్యధికంగా వెనుకబడిన కులాలను గుర్తించి వారికి ప్రత్యేకమైన అభివృద్ధి పథకాలతో ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసి తగిన నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీల సంవత్సర ఆదాయం 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ విధించిన అర్హతలను వర్తింపజేయాలని. ఎస్సీ రిజర్వేషన్ కోటాను 20 శాతానికి పెంచాలన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాల జూనియర్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన దళితున్ని సీఎం చేయాలని, నవంబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మాలల అలైబలై కార్యక్రమానికి పెద్ద ఎత్తున రాష్ట్రంలోని మాలలు, మాల మేధావులు మాల విద్యార్థులు అడ్వకేట్లు, కళాకారులు మహిళలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల పోరాడ సమితి వైస్ చైర్మన్లు మన్నే శ్రీధర్ రావు, మద్దెల వెంకటయ్య, తలారి అంజి,సంఘం కురుమూర్తి సంగమల వాసు, జట్టి కురుమయ్య, అవుట ఆంజనేయులు,జెట్టి కేశవులు కుడుముల శివ,ఎద్దుల సంగమయ్య పాల్గొన్నారు.

పద్య నాటిక రచనలో శర్మకు రాష్ట్ర స్థాయి ప్రథమబహుమతి



నవతెలంగాణ-మియాపూర్

ప్రజా-పద్యం ఆధ్వర్యంలో ఆధునిక సామాజిక స్పర్ధ నిర్వహించిన పద్య నాటిక రచన పోటీల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ హెచ్ఎంటీ స్వర్ణపురికి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి, ప్రముఖ కవి, రచయిత కటకం వెంకటరామశర్మకు రాష్ట్ర స్థాయి ప్రథమబహుమతి లభించింది. ఈ మేరకు ఆదివారం కూకట్‌పల్లిలోని భారత వికాస పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో శర్మ ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ, సినీ గేయ రచయిత శ్రీ సిరాశ్రీల చేతుల మీదుగా బమతి ప్రదానం చేయనున్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రజా-పద్యం సంస్థ ఈ పోటీలను ఈ ఏడాది జనవరిలో నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 100 వరకు ఎంట్రీలు వచ్చాయి. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన నిర్వహకులు 21 ఎంట్రీలను పరిగణనలోకి తీసుకున్నారు. వాటిపైనా లోతుగా అధ్యయనం చేసిన న్యాయ నిర్ణేతలు ఎసీపీ శాస్త్రి, మత్తి భానుమూర్తి, అవసరాల వెంకట్రావ్‌లు అందిన ఎంట్రీలలో మియాపూర్‌కు చెందిన విశ్రాంత విద్యాధికారి కటకం వెంకట్రామశర్మ రచించిన 'బృహన్నర' నాటకం ఉత్తమమైన రచనగా గుర్తించారు. ఈ మేరకు కటకం వెంకటరామశర్మకు తెలుగు రాష్ట్రాలలో ప్రథమ బమతిని ప్రకటించారు. ప్రథమ బమతితో పాటు రూ.5 వేల నగదు ప్రోత్సాహకంగా అందివ్వనున్నారు. కాగా ప్రజా పద్యం నాటక రచనలో ప్రథమ బమతి సాధించిన శర్మను ప్రజా పద్యం నిర్వహకులు నారుమంచి వెంకట అనంత కష్ణ, మారేపల్లి వెంకట పట్వర్ధన్, వీఆర్ గణపతి సహా ఇతర రచయితలు అభినందించారు.

ముదిరాజులం సామాజిక తెలంగాణ సాధనలో ముందడుగు వేద్దాం

- తాండూర్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలలో ఓట్లు ముదిరాజులవే ఎమ్మెల్యే సీట్లు ముదిరాజులే
- వికారాబాద్ జిల్లాలో ముదిరాజుల ఓటు ఎటువైపు?
- తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్



నవతెలంగాణ-దోమ

పరిగి, కొడంగల్, తాండూరు, నియోజకవర్గాలలో సుమారుగా 30 శాతం ఓటు బ్యాంకు ఉన్నా ఒక్క ఏమ్మెల్యే స్థానాన్ని కేటాయించకపోవడమే కాకుండా 3 స్థానాలను సుమారుగా 06 శాతం ఓటు బ్యాంకు లేని వర్గాలకు కేటాయించిన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకా అనీ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రిముఖ పోటీలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 30 శాతం ఓటు బ్యాంకు ఉన్న ముదిరాజుల ఓట్లు ముదిరాజులు వేసుకుంటే పరిగి, తాండూర్, కొడంగల్ 3 ఎమ్మెల్యే స్థానాలను అలవోకగా గెలిచే ముదిరాజులకా అని ప్రశ్నించారు ? తెలంగాణాలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులను గుర్తించని పార్టీలను మనమెందుకు గుర్తిద్దాం, వారికి ఓటు ఎందుకు వేద్దామన్నారు. ముదిరాజులం 'మన ఓటు మనమే ముదిరాజులకు వేసుకుందామనీ, బానిసత్వపు ఆలోచనల నుండి బయటకు వద్దామని తెలిపారు. ఓట్లు ముదిరాజులవే చట్టసభల్లో సీట్లు ముదిరాజులవేనని, ప్రజాస్వామిక అధికారం ఎవరూ పిలిచి ఇవ్వరు ఓటు ద్వారా లాక్కోవాల్సిందేనని, చట్టసభల్లో మన హక్కుల గురించి మాట్లాడుకోవాల్సింది మనమే, ఎవర్నో చట్టసభలకు పంపి మన హక్కుల గురించి మాట్లాడమంటే ఎవరూ మాట్లాడరని తెలిపారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన మేరకు సామాజిక తెలంగాణ సాధనలో ముదిరాజులమే తొలి అడుగు వేద్దామని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

- బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని యువతను ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోరారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. శనివారం తాండూర్ పట్టణ కేంద్రంలోని యువత భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలపాలన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

మా పూర్తిస్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకే ..



- ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం
- నాగార్జున రెసిడెన్సీ కాలనీ వాసులు
- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున రెసిడెన్సీకాలనీలో కాలనీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ హమీద్ పటేల్, ఎమ్మెల్యే అభ్యర్థితో కలతో ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. నాగార్జున రెసిడెన్సీ కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీ కే ఉంటుందని, వారిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. గాంధీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అభివద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్లతో నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున రెసిడెన్సీ ప్రతినిధులు రామరాజు, సత్యనారాయణ రాజు బీఆర్ఎస్ నాయకులు వాసి చంద్రశేఖర్ ప్రసాద్, రామరాజు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండల బిచ్చాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్ను అని ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తాము చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు భగవంతు, ఎంపీటీసీ వెంకట్ ప్రసాద్‌రెడ్డి, జి.రామకృష్ణ రెడ్డి, కాశప్ప, రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తనయుడి గెలుపు కోసం తల్లి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



- తన బిడ్డ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి
- జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి

నవతెలంగాణ-యాలాల

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గెలుపు కోసం తల్లి ప్రమోదినిదేవి ముమ్మరంగ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తన బిడ్డను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి తెలిపారు. తాండూర్ నియోజకవర్గంలో ప్రతితండా, గ్రామాల్లో పర్యటిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం రేల్లగడ్డ తండా, పగిడిపల్లి, అక్కంపల్లి, గ్రామాల్లో గడపగడపకూ తిరిగి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని తెలిపారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా ప్రజలందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు గ్రామాలకు చెందినవారు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో యాలాల సొసైటీ వైస్ చైర్మన్ వడ్డె రాములు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ సభ్యుల సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, సర్పంచులు వరలక్ష్మి, లక్ష్మీనారాయణ, తాండూరు ఏఎంసి డైరెక్టర్ గోవింద్ నాయక్, నాయకులు, కార్యకర్తలు, యువత, పాల్గొన్నారు

ఆడపిల్ల పుట్టడం ఇంటికి మహాలక్ష్మి



పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పి అశోక్

నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం ప్రధాన కార్యదర్శి పి యాదగిరి అరుణ జ్యోతి దంపతులకు శుక్రవారం సాయంత్రం మొదటి సంతానంగా ఆడపిల్ల పుట్టినందుకు వికారాబాద్ ప్రభుత్వాస్పత్రిలో ఉన్న పేషెంట్లకు ఆపిల్ పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంచారు. కార్యక్రమంలో పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. యాదగిరి మాట్లాడుతూ..ఆడపిల్ల పుట్టడం ఇంటికి మహాలక్ష్మి 'ఆడపిల్లను పుట్టనిద్దాం బతకనిద్దాం ఎదగనిద్దాం' అన్నారు. సమాజంలో స్త్రీ, పురుషలింగ బేధం లేకుండా అందరూ సమానంగా జీవించాలని అందుకోసం ప్రతి ఒక్కరూ సమాజంలో అవగాహన తీసుకొచ్చేందుకు పబ్లిక్ వాయిస్ ఫోరం ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.యాదగిరి, జిల్లా నాయకులు రాజు, తేజ, మచ్చేందర్, ప్రవీణ్, ప్రభాకర్, ప్రకాశ్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ జెండా ఎగరేయాలి



- డాక్టర్ మెతుకు సబిత ఆనంద్

నవతెలంగాణ-బంట్వారం

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ శనివారం వికారాబాద్ పరిధిలోని రామయ్యగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ... కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

చట్టాలపైన ప్రతి ఒకరికీ అవగాహన ఉండాలి



- తాండూర్ రూరల్ సీఐ రాంబాబు

నవతెలంగాణ-తాండూరు రూరల్

చట్టాల పైన ప్రతి ఒకరికీ అవగాహన ఉండాలని తాండూర్ రూరల్ సీఐ రాంబాబు అన్నారు. శనివారం కరణ్ కోట పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఐటీఐ కాలేజీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే రికార్డులు 100 డయల్ వాడే ఆయుధాలపై ప్రాక్టికల్‌గా చూయించి వారికి అవగాహన కల్పించారు. సీఐ రాంబాబు మాట్లాడుతూ. ఏ సమయంలో ఎలాంటి చెట్టాలను వాడుకోవాలో ప్రతి పౌరునికీ తెలిసే విధంగా ఇప్పటికే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.



మండల పరిధిలోని మోత్కూర్‌కు చెందిన దాదాపురం శ్రీనివాస్ కుమార్తె జన్మదిన వేడుకల్లో మండల జడ్పీటీసీ నాగిరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మల్లేశం, పాలేపల్లి సంతోష్, ఎండీ. సలీమ్, సంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ఇంటింటికీ వివరిస్తున్న కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి

జైలుకు వెళ్లి వచ్చినా మారని బుద్ధి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

జల్సాలకు అలవాటు పడి జైలు పాలైన తన గుణ మాత్రం మారలేదు. జైలు నుంచి విడుదలైన మరుక్షణమే తన మాత వత్తిని వదులుకోలేదు. తాళం ఉన్న ఇండ్లే టార్గెట్గా తనవత్తిని కొనసాగించాడు. మళ్ళీ కటకటాల పాలయ్యాడు. అతన్ని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ మైబిల్లి తెలిపిన వివరాలు మేరకు.. ఉప్పరిగూడ గేట్ సమీపంలో తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనానికి సంబంధించిన పేపర్లు చూపించకుండ పారిపోతుడటంతో అనుమానం వచ్చి అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలం ఉట్లకోనేరు గ్రామానికి చెందిన బళ్ళారి అజయ్ టెంట్ హౌజ్‌లో లేబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వచ్చిన ఆదాయం సరిపోక జల్సాలకు అలవాటు పడి గతంలో లింగాల, పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. ఇటీవల మళ్లీ బడంగ్‌పేట్‌లో కిరాయికి ఉంటూ మీర్‌పేట్, ఫహడిషరీఫ్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో మీర్‌పేట పోలీసులకు చిక్కాడు. చర్లపల్లి జైలులో శిక్ష అనుభవించి ఎనిమిది రోజుల క్రితం విడుదలయ్యాడు. అయినా బద్ధి మారకుండ మళ్లీ దొంగతనాలకు పాల్పడుతుం డటంతో శనివారం ఇబ్రహీంపట్నం పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. ద్విచక్ర వాహనం, రూ.మూడు వేల నగదు స్వాదీనం చేసుకున్నా రు. నిందితుడిని చర్లపల్లి జైలుకు పంపారు. క్రైం కానిస్టేబుల్ నగేష్, చంద్ర శేఖర్, సిసికెమరా కోటేశ్వరావు, మహిళా కానిస్టేబుల్ శ్రీలతలు ఉన్నారు.



ఎగిసిపడుతున్న అసంతప్తుల జ్వాలలు

- కార్యకర్తలకు న్యాయం జరిగే వరకూ ముందుకువెళ్లే ప్రసక్తే లేదు
- కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

పార్టీనే నమ్ముకుని, పార్టీకి జీవితం మొత్తం ఫణంగా పెట్టి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తరుణంలో స్థానిక నాయకులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా వేరే పార్టీలోకి వెళ్లి వచ్చిన వారికి టికెట్ కేటాయించడంపై మునుగొడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు భగ్గుమన్నారు. శనివారం కాంగ్రెస్ మునుగోడు అసెంబ్లీ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం తుర్కయంజాల్‌లోని ఓ కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిక్కెట్‌కు అప్లై చేసుకున్న వారికి కేటాయిస్తామని చెప్పి ఎలాంటి దరఖాస్తు చేసుకొని వారికి కేటాయించారని, అంతమాత్రానికి అప్లై చేసుకోవడం ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలు అని కాలయాపన చేయడం ఎందుకన్నారు. పార్టీ అధినాయకత్వం కార్యకర్తలకు ఏం మెసేజ్ ఇస్తుందన్నారని ప్రశ్నించారు. ఇలాంటి పరిణామాలు చూస్తుంటే బాధగా ఉందన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని గుర్తించాలని అన్నారు. తను పుట్టింది కాంగ్రెస్ పార్టీలో.. పెరిగింది కాంగ్రెస్ పార్టీలోనేనని, పార్టీకి ద్రోహం చేసింది లేదని అన్నారు. పాతకార్యకర్తలకు విలువిస్తేనే పార్టీకి ఓటు వేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పున్న కైలాష్ నేత, ముప్పిడి సైదులు, పైలారం రాములు, యాదమ్మ, మురళీధర్‌రెడ్డి, జంగయ్య, మంచుకొండ సంజయ్, చావులపల్లి రవి, కందుల లింగయ్య, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బడ్జెట్ కేటాయించాలి



- మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి స్వప్న
- మండల విద్యాధికారికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన అల్పాహారానికి బడ్జెట్ కేటాయించకుండా కార్మికులను నిలువునా ముంచుతుం దని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి స్వప్న ఆందోళన వ్యక్తం చేశారు. అల్పాహారానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారికి వినతి ప్రత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయించిందన్నారు. విద్యా ర్థులకు ఇడ్లీ, పూరి, బొంబాయి, రవ్వతో ఉప్మా, కిచిడి వ డ్డించాలని ప్రభుత్వం జీవోను జారీ చేసిందని చెప్పారు. కానీ దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయించలేదన్నారు. దాంతో మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టలు కొట్టే విధం గా ప్రభుత్వ నిర్ణయం ఉందన్నారు. ఒక విద్యార్థికి రూ. 8.50 నుంచి రూ.10.50పైసలు చెల్లించి పూరీలు, ఇడ్లీలు పెట్టాలని నిర్ణయించడం ఏంటనీ ప్రశ్నించారు. ఒక వ్యక్తి హెూటల్లో గనుక టిఫిన్ చేస్తే రూ.30 నుంచి రూ. 40 చెల్లిస్తున్నారని చెప్పారు. మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ, మండల కన్వీనర్ బుగ్గరా ములు, మధ్యాహ్న భోజన కార్మిక నాయకురాలు శిరీష, సరిత, ప్రేమలత, జయమ్మ, సుక్కమ్మ, యాదమ్మ, సుగుణమ్మ, లావణ్య అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గాలిలో కేసీఆర్ కొట్టుకుపోతారు

- మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్
- తాండూర్ విజయభేరి బస్సు యాత్ర



నవతెలంగాణ-తాండూర్

కాంగ్రెస్ గాలిలో బక్క కేసీఆర్ కొట్టుకపోవడం ఖాయమని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం తాండూర్, పరిగి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కర్నాకట ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. తాండూర్‌లో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి ప్రసాద్‌కు మార్ మాట్లాడారు.. కేసీఆర్ ప్రజలను మోసం చేశాడన్నారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. తాండూర్‌లో మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరాఉరు. అనంతరం తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి మా ట్లాడుతూ.. తాండూర్‌లో కష్టపడి గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మోసం చేశారన్నారు. ప్రజలకు ఇల్లు కట్టించకున్న తాను మాత్రం ఇల్లు కట్టుకొని ఇంటి చుట్టూ రోడ్డు వేసుకున్నారని తెలిపారు. కాలేజీలు కట్టించలేదు కానీ జీవోలకు మాత్రమే పరిమితం అయ్యాయని మండి పడ్డారు. పాలిటెక్నిక్ కాలేజీ రాలేదన్నారు. తాండూ రులో బీఈడీకళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. తాండూరులో మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తామన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సునీత సంపత్, కల్వ సుజాత, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమేర్ అబ్దుల్లా, నాయకులు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ధారాసింగ్, మైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



- వాల్మీకి మహర్షికి మనమెంతో ఋణపడ్డాం
- శేరిలింగంపల్లి బోయ వాల్మీకి సంఘం అధ్యక్షులు రత్న కుమార్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్‌లో శేరిలింగంపల్లి బోయ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బోయ వాల్మీకి సంఘం అధ్యక్షులు నాయని రత్న కుమార్ మాట్లాడుతూ వాల్మీకి ధర్మాన్ని ఎలా రక్షించాలో వాల్మీకి మహర్షి తన రామాయణం ద్వారా ప్రజలకు అందించారని అన్నారు. మనిషి సన్మార్గంలో నడిచేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మాణిక్ రావు, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు ఆరెపల్లి చిన్నయ్య, సైదన్న పోతురాజు, ప్రధానకార్యదర్శి కొంకల ఈశ్వరయ్య, వీరస్వామి, తులసి రాజు ఆర్గనైజింగ్ సెక్రటరి కొంకల నాగయ్య, కొంకల శ్రీవర్ధన్, జింకల అంజనేయులు, ఉప కార్యదర్శి కొమారి మద్దిలేటి నాని వీరంజనేయులు, సలహదారులు రాములు, గిరిబాబు మరియు కమిటీ సభ్యులు జల్లి రవి నాయుడు, మండ్ల రమేష్ బి.భాస్కర్, నాయిని పరుషరాముడు, కావలి నరసింహ్మా, బోగిమల్ల శ్రీరాముడు స్వామి, ముత్త సాయిబాబా, సాగాలయ్య, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాఫ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆజాలో కల్బ్ కలెక్షన్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఫ్యాషన్ ప్రపంచంలో అద్భుతమైన కలెక్షన్ ను నాఫ్స్ ద్వారా రిజ్వాన్, షమ్నా 'కల్బ్' ని సమర్పిస్తున్నారు. సమకాలీన నైపుణ్యంతో మొఘల్, మిడిల్ ఈస్ట్ ఆర్కిటెక్చర్ వైభవాన్ని ఇది ప్రతిబింబిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఇది ఒక మంత్రముగ్ధమైన కలెక్షన్‌గా అభివర్ణించవచ్చుని, 'కల్బ్' ప్రకృతిలోని నిర్మలమైన వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. మాస్ గ్రీన్, ప్యూటర్ గ్రే, డస్టీ బాదం, సాల్మన్ బ్లషలు నాఫ్స సిగ్నేచర్ క్లాసిక్ న్యూటల్స్ ఆఫ్ ఐవరీ, డికేడెంట్ క్రీమ్‌లు, టాన్‌లతో మిళితం అవుతాయని, ఇవి ప్రశాంతత, అధునాతన భావాన్ని రేకెత్తిస్తాయి, మంత్రముగ్ధులను చేసే వేదికను ఏర్పాటు చేస్తాయని పేర్కొన్నారు. ఆకాశం అంతా వ్యాపించే మెరుపుల ప్రేరణతో ఈ కలెక్షన్ ఉందని, థ్రెడ్, మిర్రర్ వర్క్, సున్నితమైన మెటాలిక్ ఎంబ్రాయిడరీలతో డయాఫానస్ వస్త్రాలను అలంకరించిం దన్నారు. తేలుతున్న మేఘాల వల్లే, ఈ అలంకారాలు ఉన్నాయి. హ్యాండ్‌స్పన్ చందేరి, పురాతన హస్తకళకు నిదర్శనం. సంప్రదాయం, ఆధునికత కలయికను సృష్టించిందని చేతితో వేసిన రంగులు షిబోరి అల్లికలతో కలవన్నారు. ఈ సందర్భంగా రిజ్వాన్, షమ్నా మాట్లాడుతూ కల్బ్ పాతకాలపు సోయగాన్ని ప్రతిధ్వనిస్తుందన్నారు. అదే సమయంలో ఈ శకం సారాన్ని సున్నితంగా ప్రతిబింబిస్తుందని తెలిపారు. 'సిటీ ఆఫ్ పర్ల్స్'లో ఫ్యాషన్‌పై ఆసక్తి ఉన్న వారి కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇది తరాలకు మించిన భావోద్వేగ సంబంధాన్ని సష్టిస్తుందన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న స్వభావాన్ని సూచిస్తుందన్నారు. గతం భవిష్యత్తుతో ముడిపడి ఉంటుందన్నారు.



ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- కల్వకుర్తి నియోజకవర్గంలో ఆచారి ముమ్మరంగా ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-ఆమనగల్

ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం నియోజకవర్గంలోని చెర్క్యార్, బండోనిపల్లి, బొల్లంపల్లి, చెదుర్వెల్లి తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆచారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరికీ ఇచ్చారు అవకాశం తనకు ఒకసారి అవకాశం కల్పించాలని వేడుకున్నారు. 30 ఏండ్లుగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న తనను ఆదరించాలని కోరారు. తనను శాసన సభకు పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. గతంలో రెండుసార్లు ఆతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోకి విచ్చేసిన అచారిని స్థానిక నాయకులు, మహిళలు డప్పుల దర్వులతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, న్యాయవాది కృష్ణయ్య, శ్రీనివాస్, రామస్వామి, విజేందర్ రెడ్డి, చక్రపాణి, పరమేష్, జంగయ్య, బాలస్వామి, రాంరెడ్డి, రవి రాథోడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్, చంద్రధన గ్రామాల్లో పంజుగుల రాములు, కొత్త ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మృతదేహంపై పూలమాలలు వేసి, నివాలులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 3వేల ఆర్థిక సహాయం సర్పంచ్ అందజేశారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో రూ,3వేలు అందజేశారు. గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మృతుడి కుటుంబానికి రూ,3వేలు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి రూ. 2వేలు, స్థానిక ఎంపీటీసీ మల్లికేడి అంబాజీ రూ. వెయ్యి, గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ రూ. వెయ్యి, ఎన్నిడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి ద్వారా రూ. 3వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్, వార్డు సభ్యులు యాదయ్య, పెంటయ్యగౌడ్, సుల్తాన్, రాజు, సాయి, సుదాకర్, సాయికిరణ్, మధు, బాల్ చెన్నయ్య, సతీష్, వెంకటయ్య, రవి, సీనియర్ నాయకులు ఏన్నం వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు ఆరిఫ్, వద్దే వెంకటయ్య, లింగం యాదవ్, వద్దే రాజు, సయ్యద్ గౌస్, మహేష్, ఫుల్జాల విష్ణు, వి.రమేష్, మహేష్, నసిర్, బాల్ నరసింహ, నరేష్, చోటు, ముజీబ్, నాయకులు చిత్తరంజన్ దాస్, వెంకట్ రెడ్డి, పెంటారెడ్డి పాల్గొన్నారు.



మహేశ్వరంలో కదిలిన గులాబీ దండు

- అభివృద్ధి కోసం మళ్లీ సబితమ్మే రావాలి అంటూ గులాబీ శ్రేణుల నినాదాలు
- 30 రోజులు తన కోసం పని చేస్తే, ఆ తరువాత మీ కోసం నా చివరి శ్వాస వరకూ పనిచేస్తా
- బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

కేసీఆర్ జిందాబాద్,సబితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి.. కారు గుర్తుకే మన ఓటు అనే నినాదాలతో గులాబీ దండు మహేశ్వరం గల్లీల్లో మార్మోగించింది. శనివారం కార్యకర్తలతో భారీ ర్యాలీతో పోతర్ల బాబయ్య ఫంక్షన్ హల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజకవర్గానికి సేవ చేయటానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారనీ, అందరూ ఆశీర్వదించాలని కోరుకున్నారు. సబితమ్మ వెనుక ఉన్న బలగాన్ని చూసి మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చ జరుగు తుందంటేనే మహేశ్వరం నియోజకవర్గంలోని కార్యకర్తల, నాయకుల బలం ఎంటో తెలుస్తుం దన్నారు. ప్రతి కుటుంబానికీ కేసీఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరిందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. 30 రోజులు తన కోసం పని చేయండి ఆ తర్వాత మీ కోసం నా చివరి శ్వాస వరకూ పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేస్తున్నారని భావించి ఓటు వేయాలని ఇటీవలే ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని ఆ దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, నిరుపేదలకు భరోసానిస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ వస్తేనే మన ప్రాంతంలో మెట్రో పరుగులు పెడుతుందని, మెడికల్ కాలేజీ వస్తుందన్నారు. మరో హైటెక్ సిటీగా మన ప్రాంతం మారబోతుందన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలంగా ఉందని, ఇంటింటి ప్రచారంతో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకెళ్లాలని కోరారు. మంత్రి సబితమ్మను ధీటుగా ఎదుర్కొనే నాయకులే ప్రతిపక్షాలకు దొరకటం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కౌశిక్‌రెడ్డి, ఎంపీపీ సునీత అంధ్యానాయక్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు చంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షులు ఆంగోతురాజు నాయక్, నియోజకవర్గ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, పీఎస్‌సీ చైర్మెన్ పాండు యాదవ్, వైస్ చైర్మెన్ వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు థామస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, కూన యాదయ్య, కర్రోల చంద్రయ్య, కబడ్డీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, అంబయ్య యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు అదిల్ ఆలీ, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి





- కాంగ్రెస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఆకుతోటపల్లి, సింగంపల్లిలో విస్తృత ప్రచారం
- ఇంటింటి ప్రచారంలో సుంకిరెడ్డి, బాలాజీ సింగ్, ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి, సింగంపల్లి తదితర గ్రామాలలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బాలాజీ సింగ్ తదితరులతో కలసి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి నిరుద్యోగుల ఊసురు పోసుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సూచించారు. అదేవిధంగా అబద్దాల హామీలతో గెలుపొంది ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన నాయకులకు సరైన గుణపాఠం చెప్పాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమైందని, ఈవిషయాన్ని ప్రజలే చర్చించుకుంటున్నారని వారు గుర్తు చేశారు. కల్వకుర్తి అసెంబ్లీలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఖలీల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, రచ్చ శ్రీరాములు, ఆకుతోటపల్లి, పోలేపల్లి, ఖానాపూర్ గ్రామాల సర్పంచ్లు శ్రీపాతి రజనీ శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాం, వెంకట్ రాంరెడ్డి, మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్, సీనియర్ నాయకులు రవికాంత్ గౌడ్, మండ్లి రాములు, గుజ్జుల మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కష్ణ నాయక్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇమ్రాన్ బాబా నియామకం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ బాబా కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఇమ్రాన్ బాబాను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ శనివారం ప్రకటించారు. ఈమేరకు ఇమ్రాన్ బాబా కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఇమ్రాన్ బాబా



మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ తాలూకా ప్రధాన కార్యదర్శిగా నియమించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ తోపాటు పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, ఇక ముందు కూడా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- చేవెళ్లలో విజయభేరి బస్సు యాత్ర



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పిలుపునిచ్చారు. శనివారం తాండూరు నుంచి రెండో విడత విజయభేరి బస్సు యాత్రను ప్రారంభమైన కాంగ్రెస్ విజయభేరి యాత్ర చేవెళ్లలో రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా కర్నాటక పీసీసీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డీకే హాజరయ్యారు. చేవెళ్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. దమ్ముంటే కేసీఆర్ ఓ సారి కర్నాటకకు రావాలని సవాల్ విసిరారు. కర్నాటక రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన 5 స్కీంలను పరిశీలించేందుకు రావాలని ఆహ్వానించారు. ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయాలా లేదంటే ఇతర మార్గాల ద్వారా ఎలా వచ్చిన పరవాలేదన్నారు. కాంగ్రెస్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. రాజకీయాల గురించి ఆలోచించ కుండా నిర్ణయం తీసుకుందని, అలాంటి పార్టీకి మద్దతుగా నిలవాల్సిన సమయం వచ్చిందని, ఆలోచించాలని తెలిపారు. కానీ పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని హామీలను అమలు చేశారని ప్రశ్నించారు.

టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గుర్తు మీద గెలిచి బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయిన వారిని ఈసారి ఎలక్షన్లలో అసెంబ్లీ గేటులోకి రానివ్వకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభారత్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి మన్సూర్ అలీఖాన్, మాజీ మంత్రి ప్రసాద్ కుమార్, పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భారత్, చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి, అసెంబ్లీ యోజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి, యువజన మండల యూత్ అధ్యక్షుడు మధ్యల శ్రీనివాస్, మైనారిటీ నాయకులు మహమ్మద్ ఖదీర్ పాషా, వాజిద్ భాయ్,వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణవేణిరాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, అనంతరాములుగౌడ్, కావలి వెంకటేష్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పాండు యాదవ్, యాలాల్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం వాల్మీకి జయంతి మహర్షి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మెన్ కల్వకుర్తి నియోజకవర్గం ఎలక్షన్ ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, వాల్మీకి మహర్షికి పూజలు చేశారు. ఆగ్రామ వాల్మీకి సంఘం నాయకులు శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలైందనీ, ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. వాల్మీకిగా మారిన తర్వాత రామాయణ మహా గ్రంథాన్ని రచించి సీతారాముల జీవిత చరిత్ర తెలియజేయడంతో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. మనుషుల మధ్య అనుబంధాలను ఆ గ్రంథం ద్వారా తెలియజేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో మంచి పనులు చేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్ రెడ్డి, దామోదర్, రేణు రెడ్డి , మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య, లింగారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, అశోక్‌గౌడ్, పాండు, ముత్యాలు, కృష్ణయ్య, వాల్మీకి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యరాజ్, అడ్వకేటర్ గోపాల్, వాల్మీకి సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ వాల్మీకి పార్థు సత్యం, శేఖర్, కిషన్, పవన్ వాల్మీకి, కొండల్ రాఘవేందర్, నిరంజన్, భరత్, వెంకటయ్య, పులి రాజు, పాండు, శీను, జంగయ్య, సత్యం, కురుమయ్య, శీను, వెంకటయ్య, శంకర్, రాఘవేందర్, కృష్ణయ్య, రమేష్, మహేష్, శ్రీశైలం, బన్నీ, శీను, శివ ,అంజి, మల్లేష్, రామచంద్రి, సత్యం, పాండు, కొమురయ్య, బాలయ్య, జంగయ్య అఖిల్, రాజేష్, అనిల్, రాము, చరణ్ ,జంగయ్య, నారయ్య, పి మల్లేష్, వాల్మీకి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- పదవులు అనుభవించి ఆరోపణలా
- భూకబ్జాలు నిరూపించేందుకు సిద్ధమా
- బీఆర్ఎస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కేశంపేట

పార్టీలో లేకున్నా పిలిచి పదవులు ఇస్తే సొంత లాభం కోసం పార్టీని వీడి నేడు భూకబ్జాలు అంటూ అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను కాదని ఎమ్మెల్యే దయా దాక్షిణ్యాలతో పదవులు ఇస్తే స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడి, నేడు ఎమ్మెల్యే కుటుంబంపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మంచితనాన్ని ఆసరాగా తీసుకుని పదవిని అనుభవించాక తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లు అన్న చందంగా ఎమ్మెల్యే, వారి కుటుంబంపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలోని సర్వేనెంబర్ 176 నందు ఎంపీపీ రవీందర్ యాదవ్ 10 ఎకరాల పొలాన్ని కబ్జా చేశారని ఇటీవల సామాజిక మాధ్యమాల్లో కొందరు చేసిన ఆరోపణలను ఖండిస్తూ వాస్తవ విషయాలను మీడియా ముందు వివరిస్తున్నామని అన్నారు. దమ్ముంటే ఎమ్మెల్యే కుటుంబం ఎక్కడైనా భూకబ్జాలకు పాల్పడినట్టు నిరూపించేందుకు సిద్ధమా అని సవాళ్లు విసిరారు. అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నాయకులు సిగ్గు తెచ్చుకోవాలని చురకలు అంటించారు. రాజకీయ లబ్ది కోసం తప్పుడు ప్రయోగాలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, నారాయణ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, అంజిరెడ్డి, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీశైలంగౌడ్, జమాల్ ఖాన్, యాదగిరిరావు, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, శ్రీనివాసులు, రాఘవేందర్ ముదిరాజ్, వాసు ముదిరాజ్, జగన్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, సాజిత్, లింగారెడ్డి, శేఖర్, బీరప్ప, శేఖర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో వైద్య సేవలు



నవతెలంగాణ-మొయినాబాద్

మండలంలోని మేడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ధూది ప్రవీణ్ కుమార్ శనివారం శ్రీ వెంకటేశ్వర మెడికల్ షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉస్మానియా హాస్పిటల్ సీనియర్ డాక్టర్ శ్రీహరి ఎంబీబీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో గ్రామస్తులకు దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో గ్రామానికి అందుబాటులో ఆస్పత్రులు మందుల దుకాణాలు లేనందున టౌన్‌కు వెళ్లాల్సి వస్తుందని అన్నారున. అత్యవసర మందులు కోసం పది కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తుందన్నారు. గ్రామంలో మెడికల్ షాప్ అందుబాటులో ఉండడం వల్ల గ్రామస్తులందరికీ సేవాగానే పరిగణించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు